

https://epaper.agranetha.com

RNI NO : TELTEL/2015/66279

# అగ్రనేత

తెలుగు దినపత్రిక


Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి : 09 సంచిక : 137 పేజీలు : 6 వెల: రూ : 2 బుధవారం, 24 జూలై 2024


# తెలంగాణపై కేంద్రం వివక్ష చూపింది..

# బడ్జెట్‌పై సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు..

**అగ్రనేత** న్యూస్ : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రం పట్ల కక్ష పూరితంగా వ్యవహరించారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. 18సార్లు తాము మంత్రుల బృందంతో కలిసి రాష్ట్ర విభజన చట్టానికి సంబంధించి సమస్యలు తీర్చాలని కేంద్ర మంత్రులను కోరినట్లు తెలిపారు. చాలా సార్లు ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర సమస్యలపై వివరించామన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై స్పందించారు. జూబ్లీ హిల్స్ లోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు.



తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం ఆలోచన చేయడం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో తాను, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయంగా ప్రధాన మంత్రి మోదీని కలిసి రాష్ట్రానికి రావల్సిన నిధులపై వివరించామన్నారు. తమ రాష్ట్రంపట్ల పెద్దన్న పాత్ర పోషించమని కోరినట్లు ఈ సందర్భంగా తెలిపారు. అనవసరమైన బేషజలకు తాముపోలేదన్నారు. బీహార్, ఆంధ్రకి తప్ప ఎవరిని పట్టించుకోలేదన్నారు. ఇది కుర్చీ కాపాడుకోవడం కోసం పెట్టిన బడ్జెట్ లాగా ఉందన్నారు. ఏపీలో పోలవరం నిర్మాణనికి వేల కోట్లు ఇస్తామంటున్న కేంద్రప్రభుత్వం.. తమ ప్రాజెక్టులకు ఎందుకు నిధులు ఇవ్వరని ప్రశ్నించింది. కేంద్రంతో ఫ్రెండ్లిగా ఉండటం తమ చేతగాని తనం కాదన్నారు. వివక్ష లేకుండా తమ రాష్ట్రానికి రావల్సిన నిధులు కేటాయించాలన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్ని నిషేధించినట్టు కనిపిస్తోందన్నారు. మొదటి నుండే ప్రధాని తెలంగాణ పట్ల వ్యతిరేకత చూపిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రాకు మాత్రం అన్ని విధాలుగా నిధులు ఇచ్చారని తెలిపారు. అయితే దానికి తాము ఎలాంటి విమర్శలు చేయడంలేదన్నారు. అదే సందర్భంగా పునర్విభజన చట్టంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని మాత్రం అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. మద్దతు ఇచ్చే పార్టీలతో లాలూచీ పడిన బడ్జెట్ ఇది అని విమర్శించారు. తెలంగాణకు నిధులు కేటాయింపులో పూర్తిగా విఫలం అయినందుకు కేంద్రమంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి రాజీనామా చేయాలన్నారు. రాష్ట్రానికి నిధులు తేనప్పుడు 8మంది బీజేపీ ఎంపీలు ఎందుకు ఉన్నట్లు అని ప్రశ్నించారు. బడ్జెట్‌ను మరోసారి సవరించి తెలంగాణకు నిధులు విడుదల చేయాలన్నారు. నిధులు విడుదల చేసేంత వరకూ కాంగ్రెస్ ఎంపీలు పోరాడుతూనే ఉంటారని స్పష్టం చేశారు. దీనికి ఎంఐఎం సహకరించాలని కోరారు.

# నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదు : సుప్రీంకోర్టు




**అగ్రనేత** న్యూస్ : నీట్-యూజీ పరీక్ష ను మళ్లి నిర్వహించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పరీక్ష నిర్వహణలో వ్యవస్థాపరమైన లోపాలు ఉన్న మాట వాస-వమేనని, అయితే ఈ లోపం వల్ల కేవలం 155 మంది అభ్యర్థులు లబ్ధి పొందారని, దాని కారణంగా మిగతా అభ్యర్థులందరికీ తిరిగి పరీక్ష నిర్వహించాల్సిన అసవరం లేదని దేశ సర్వోన్నత న్యాయ-స్థానం పేర్కొన్నది. నీట్ పేపర్ లీకేజీ ద్వారా పరిమిత సంఖ్యలో మాత్రమే అభ్యర్థులు లబ్ధి పొందారని, ఆ లబ్ధిపొందిన అభ్యర్థులపై చర్యలు తీసుకోవాలని కోర్టు సూచించింది. పరీక్ష తిరిగి నిర్వహిస్తే మొత్తం 24 లక్షల మంది అభ్యర్థులు ఇబ్బందుల పాలవుతారని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ వ్యాఖ్యానించారు

# బడ్జెట్ ఎఫెక్ట్..

# భారీగా తగ్గిన బంగారం వెండి ధరలు..!



దేశీయ బులియన్ మార్కెట్లో మంగళవారం భారీగా బంగారం ధరలు తగ్గాయి. ఫ్యూచర్స్ మార్కెట్లో పది గ్రాముల బంగారం (24 క్యారట్స్) రూ.3702 తగ్గింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. బంగారం, వెండి దిగుమతిపై కస్టమ్స్ సుంకం తగ్గించారు. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ ట్రేడింగ్ మీద సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్ పెంచారు.మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్ (ఎంసీఎక్స్) ఆగస్టు గోల్డ్ కాంట్రాక్ట్ తులం రూ.3702 తగ్గి (5.09 శాతం0 రూ.69,016లకు చేరుకున్నది. మరోవైపు కిలో వెండి ధరలు కూడా భారీగా తగ్గాయి. కిలో వెండి ధర సెప్టెంబర్ డెలివరీ రూ.4704 తగ్గి రూ.84,499లకు దిగి వచ్చింది.దేశంలోని ప్రధాన నగరాల్లో తులం బంగారం ధరలు ఇలా (24 క్యారట్స్)

**నగరం -22 క్యారట్స్ 24 క్యారట్స్ -18 క్యారట్స్ (రూ)**
**చెన్నై - 65,500 - 71,460 - 53,650**
**ముంబై - 64,950 - 70,860 - 53,140**
**ఢిల్లీ - 65,100 - 71,01- 53,270**
**కోల్‌కతా - 64,950 - 70,860 -53,14**
**బెంగళూరు- 64,950 -70,860 - 53,140**
**హైదరాబాద్ - 64,950 - 70,860 - 53,140**

# కేంద్ర బడ్జెట్‌లో

# ఆంధ్రప్రదేశ్‌కు వరాల జల్లు



**అగ్రనేత** న్యూస్ : కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు వరాల జల్లు ప్రకటించడంపై అసెంబ్లీ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. అమరావతికి ప్రత్యేక నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న ఏపీకి ఆక్సిజన్ అందించి కేంద్రం బతికిస్తుందన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని.. కేంద్రం నుంచి మరిన్ని నిధులు వస్తాయని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. బడ్జెట్ లో అధిక కేటాయింపులపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. రాజధాని కోసం రూ.15 వేల కోట్లు కేటాయించినందుకు.. పవన్ కల్యాణ్ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

### సామాన్య ప్రజలకు బలం చేకూర్చింది: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

దేశంలోని సామాన్య ప్రజలకు బలం చేకూర్చే పని ప్రభుత్వం చేసిందన్నారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు. ఏపీని ఆదుకుంటామని హామీ ఇచ్చిన ప్రధాని మోదీ.. బడ్జెట్‌లో ఆ మాట నిలబెట్టుకున్నందుకు ఆయనకు ధన్యవాదాలు తెలుపారు. 15 వేల కోట్ల ప్యాకేజీని అందించినందుకు రాష్ట్ర ప్రజలు, రైతులు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు చెప్పాలని కేంద్రమంత్రి కోరారు.

### రాష్ట్ర అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తాం: నాదేండ్ల

కేంద్ర బడ్జెట్‌పై జనసేన నేత నాదెండ్ల ప్రశంసలు కురిపించారు. బడ్జెట్‌లో ఏపీకి పెద్దపీట వేశారు.. జనసేన తరపున కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఇది అమరావతికి కూటమి పూర్వ వైభవం తెస్తుందన్నారు. పోలవరం నిర్మాణం పూర్తి చేస్తామని.. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొస్తామని, రాష్ట్ర అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తామని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

### కేంద్రం నుంచి ఏపీకి అన్ని విధాలుగా సాకారం: పురంధేశ్వరి

బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులపై ఎంపీ పురంధేశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి, పోలవరం నిర్మాణం కేంద్రం తీసుకున్నట్టేనని.. దీనిలో భాగంగా అమరావతికి రూ.15వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఇతర సంస్థల నుంచి నిధులు తెచ్చుకోవడానికి మార్గం సుగుమం చేసిందని.. పోలవరం నిర్మాణానికి సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. కేంద్రం నుంచి ఏపీకి అన్ని విధాలుగా సాకారం లభించిందని పురంధేశ్వరి వివరించారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి







ఉప్పల్, జూలై 23( అగ్రనేత ): ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం పరమేశ్వర్ రెడ్డి ,రజితపరమేశ్వర్ రెడ్డి లు రామంతాపూర్ శ్రీరమణపురం కాలనీ లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఈఈ నాగేందర్, వాటర్ వర్క్స్ అధికారి రజనీకాంత్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు. శ్రీరమణపురం కాలనీ లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా కొత్త తాగునీటి పైపు నిర్మాణం పనులు చేయిస్తున్నారు. తొందరలోనే స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులతో పాటు సీసీ రోడ్డు పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్రీరమణపురం కాలనీ అధ్యక్షులు రాములు ,రాఘవేందర్ ,సాయిలు ,లూకాస్ ,సత్తి రెడ్డి సందీప్బాక్క సురేష్ , సీతారామ శర్మ, నరసింహారెడ్డి గారు బాబురావు గారు సురేష్, యాదగిరి, పాండు, సాయిబాబా, శ్రీనివాస్, సంతోష్, సోమశేఖర్ అప్ప, యాదమ్మ, శ్యామల, మల్లమ్మ, నక్షత్రమ్మ, పావని, వెంకట్, పాఠక్ శర్మ తదితరులు పాల్గొన్నారు.


# రోడ్డుపై చెత్త వేసిన డ్రైవర్ కు జరిమానా విధించిన మున్సిపల్ అధికారులు





ఉప్పల్, జూలై 23 ( అగ్రనేత ): ఉప్పల్ మెయిన్ రోడ్డులో చెత్త వేసినందుకు బస్సు డ్రైవర్ కు జరిమానా వేసిన మునిసిపల్ అధికారులు. జరిమానా విధించారు. హనుమకొండ డిపో- 1, %ూ 03 %0430 బస్సు కు చెందిన డ్రైవర్ చెత్తను వేశాడు. శానిటేషన్ విభాగం డి ఈ చందన ఆ డ్రైవర్ కు జరిమానా విధించారు. ఉప్పల్ చౌరస్తాలోని జిల్లా బస్ స్టాప్ లో చెత్త వేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మరి ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉంటుందని అందుకే జరిమానాలు విధించినట్లు డి చందన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సక్రమించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# ప్రజాప్రయోజనమే ముఖ్యం రేవంతన్నకు నిధుల విడుదలలో ఉప్పల్ కే ప్రధమ ప్రాధాన్యం: ఎంపీ ఆర్




ఉప్పల్, జూలై 23( అగ్రనేత ): ఉప్పల్- వరంగల్ జాతీయ రహదారిపై రోడ్లపై వర్షం నీరు నిలవకుండా ఒక కోటి పది లక్షల వ్యయంతో సబ్ స్టేషన్ వద్ద ఉప్పల్లో భారీ సంపు నిర్మాణం చేపట్టడం పట్ల ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రేవంతన్న చొరవతో ఉప్పల్ సబ్టేషన్ వద్ద రూ. 1.10 భారీ సంపు నిర్మాణం పనులు అధికారులు ప్రారంభించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప్పల్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ నిధులు విడుదల చేస్తూ అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల ఆయన పట్ల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉప్పల్ నియోజకవర్గానికి ఇప్పటికే రెండు పర్యాయాలు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

# బీజేపీని తెలంగాణ ప్రజలు క్షమించరు: ఎం.పి.ఆర్



ఉప్పల్, జూలై 23 (అగ్రనేత ): బీజేపీని తెలంగాణ ప్రజలు క్షమించరని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. కేంద్ర బడ్జెట్లో బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, మెట్రో కారిడార్, రీజనల్ రింగ్ రోడ్డు, రంగారెడ్డి-పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ కు నిధులు ఎందుకు కేటాయించలేదని పరమేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. పునర్విభజన హామీల్లో ఏపీకి మాత్రమే నిధులు కేటాయించారని ఆరోపించారు. సవరించిన బడ్జెట్లో తెలంగాణకు నిధులు విడుదల చేయాలని విడుదల చేశారు.

# స్మితా సబర్వాల్ చేసిన వాఖ్యలు వెనక్కి తీసుకొని, క్షమాపణ చెప్పాలి

## ప్రియదర్శిని మేడి బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




చిట్యాల అగ్రనేత : బాధ్యతాయుతమైన ఐ. ఏ. ఎస్. అధికారి స్మిత సబర్వాల్, వికలాంగుల పట్ల చేసిన అనుచిత వాఖ్యలు, వెంటనే వెనక్కి తీసుకొని, వికలాంగులకు క్షమాపణ చెప్పాలని ప్రియదర్శిని మేడి బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగానికి విరుద్ధంగా ఈ వ్యాఖ్యలు ఉన్నాయని రాజ్యాంగ విలువలకి తూట్లు పొడిచే విధంగా స్మిత్ సబర్వాల్ గారు మాట్లాడటం గర్హనీయం. అవకాశాలు కల్పిస్తే ఎవరైనా ఏదైనా సాధించగలం అనే నమ్మకాన్ని రాజ్యాంగం ద్వారా పొందుపరచడం జరిగింది. ఆమె మాట్లాడుతూ ఎందరో వికలాంగులు విభిన్న ప్రతిభను కనబర్చి, చరిత్ర పుటల్లోకి ఎక్కిన సంఘటనలు స్మిత సబర్వాల్ మరవరాదని ఆమె అన్నారు. మీరన్నట్టు నిజంగా బ్యూరోక్రాట్లు అంతే సమర్థవంతంగా రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగకుండా పనిచేస్తూ ఉంటే ఇప్పటికే మన దేశ కరెన్సీ డాలర్ తో సమానం అయి ఉండేది. ఇంత గొప్ప స్థాయిలో ఉన్నటువంటి వ్యక్తి ఇంత సంకుచితంగా ఆలోచించటం శోచనీయం. వికలాంగుల సమాజానికి స్మిత సబర్వాల్ భేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనిచో బి ఎస్ పి పార్టీ ఆద్వర్యంలో ఆందోళనలు చేపడతామని ఆమె హెచ్చరించారు.

# కాప్రా గాంధీనగర్ లో ఫలహారం బండి ఊరేగింపు కు హాజరైన ఎంపీఆర్





ఏఎస్ రావు నగర్, జూలై 23( అగ్రనేత ): బోనాలను పురస్కరించుకొని సత్యనారాయణ అద్వర్యం లో ఫలహారం బండి ఊరేగింపు లో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, మల్లారెడ్డి ,బాబు రావు ,రాకేష్ ,పూర్ణ యాదవ్ ,పవన్ శ్రీహరి ,విట్టల్ నాయక్ ,లింగం ,అజీజ్ ,భూపాల్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి ,శివ,సురేందర్ రెడ్డి ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్వాతంత్ర సమరయోధులు బాలగంగాధర్ తిలక్, చంద్రశేఖర్ ఆజాద్ జయంతి వేడుకలు







**- చిలుకా నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో**

**ఉప్పల్, జూలై 23 ( అగ్రనేత ):** స్వాతంత్ర్య సమరయోధులు లోకమాన్య బాలగంగాధర్ తిలక్, చంద్రశేఖర్ ఆజాద్ జయంతి వేడుకలను చిల్కానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ భారతదేశ ప్రజల బానిసత్వం నుండి విముక్తి కోసం తమ ప్రాణాలను భరతమాత పాదాల వద్ద అర్పించిన గొప్ప దేశభక్తులు అయినా వారి జయంతి సందర్భంగా వారికి పుష్పాంజలి అర్పిస్తూ భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రారంభించిన మొదటి వ్యక్తి "స్వరాజ్యం నా జన్మ హక్కు" దానిని సాధించి తీరుతానని ఎంతో మంది ఆనాటి స్వతంత్ర పోరాటంలో యువకులకు మార్గదర్శి స్వతంత్ర పోరాట యోధులకు ప్రేరణ బాల గంగాధర్ తిలక్ ని ఈయన గణేష్ ఉత్సవాలను ప్రారంభించి దేశ ప్రజలలో చైతన్యం రగిలించి స్వతంత్ర పోరాటంలో భాగస్వామ్యం చేశారు. పత్రికలను స్థాపించి ప్రజలను చైతన్య పరిచేందుకు కృషి చేశారని తిలక్ ఉపన్యాసలు దేశ ప్రజల్లో ప్రేరణ కలిగించే విధంగా ఉండేవి. ఈయన ప్రసంగలను బ్రిటిష్ ప్రభుత్వం నిలిపివేసి తిలక్ ను ఎన్నో సార్లు జైలుకు తరలించారని గోనె శ్రీకాంత్ అన్నారు. స్వాతంత్ర్యం ఇంటిపేరు చిరునామా చెరసాల అని కేవలం 14 సంవత్సరాల వయస్సు లోనే స్వతంత్ర పోరాటంలో అడుగు పెట్టిన చిరుతపులి బ్రిటిష్ తెల్లదొరల గుండెల్లో రైళ్లు పరుగెతించిన బెబ్బులి "చంద్రశేఖర్ ఆజాద్" కేవలం దేశంకోసం 25 సంవత్సరాలు జీవించి తాన ప్రాణాలను ధర్మకోసం, దేశసేవకు అంకితం చేసిన గొప్ప మహనీయుడు ఆజాద్ అందుకే దేశంకోసం పరాయి పాలనలో నీచమైన దుర్భలమైన బ్రతుకులకు వెలుగులు నింపడంకోసం తమ జీవితాలను త్యాగం చేసి అర్పించిన ప్రతి ఒక్కరూ మన దృష్టిలో బ్రతికే ఉన్నట్లుగా భావించాలని గోనె శ్రీకాంత్ అన్నారు. నేటి యువత ఆ మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకు నడావాలని వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోనె అంజయ్య, పలుగుల యాదగిరి, సతీష్ శర్మ, కంచర్ల భరత్ రెడ్డి, పుప్పాల వేంకటేష్, స్వామి యాదవ్, ఆడెపు అంజయ్య, గొట్టిముక్కల ప్రదీప్ కుమార్, అశ్వన్ కుమార్, రామరాజు యాదవ్, ఆరగంటి రాజేష్, ఆలే నరేందర్, పారుపాటి రాంరెడ్డి, కావాలి నర్సింహ్మా, కృష్ణ ముదిరాజ్, ఎక్కలదేవి నర్సింహ్మాలు, పోనబోయిన సుధాకర్, పోలోజు శ్రీనివాస్ చారి, కాసుల రామకృష్ణ గౌడ్, రాచకొండ శివకుమార్, నక్కబొయిన కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు మరింత చేరువగా రాచకొండ పోలీస్ కమిషనరేట్




**-పోలీసు స్టేషన్లు, కార్యాలయాల్లో ఏర్పాటు చేయనున్న క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించిన కమిషనర్ సుధీర్ బాబు**

**ఉప్పల్, జూలై 23 (అగ్రనేత ):** రాచకొండ పోలీస్ కమిషనరేట్




సామాజిక మాధ్యమాల అకౌంట్ల గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు, వాటిని అందరికీ చేరువ చేసేందుకు సీపీ సుధీర్ బాబు మంగళవారం క్యూఆర్ కోడ్ పోస్టర్లను రాచకొండ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ. రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా రాచకొండ పోలీస్ "ఫేస్ బుక్" "ఎక్స్" "ఇన్స్టాగ్రామ్" వంటి సామాజిక మాధ్యమాల అకౌంట్లు, యూట్యూబ్ ఛానల్ నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రతీ పోలీస్ స్టేషన్ ఆవరణలో రిసెప్షన్ లో రాచకొండ పోలీస్ క్యూఆర్ కోడ్ కలిగిన పోస్టర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలంతా ఈ క్యూఆర్ కోడ్ ను ఉపయోగించుకుని, తమ మెబైల్ ఫోన్లలో స్కాన్ చేయడం ద్వారా సంబంధిత రాచకొండ కమిషనరేట్ సోషల్ మీడియా అకౌంట్లకు సులభంగా చేరుకుని సబ్ స్క్రైబ్ చేసుకోవచ్చని, ఫాలో కావచ్చని తెలిపారు. కాలానికి అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీని ఉపయోగించుకుంటూ ప్రజలకు మరింత చేరువ



అయ్యేందుకు, వారికి మెరుగైన సత్వర సేవలు అందించేందుకు, వారితో ప్రత్యక్ష సంబంధాలు పెంపొందించుకోవడానికి ఈ సోషల్ మీడియా అకౌంట్లు దోహదం చేస్తాయని సీపీ పేర్కొన్నారు. ప్రజల్లో రాచకొండ కమిషనరేట్ సోషల్ మీడియా అకౌంట్ల గురించి మరింత ప్రచారం కల్పిస్తామని, ప్రతీ ఒక్కరూ వాటిని ఫాలో కావాలని సూచించారు. వీటి ద్వారా ఎప్పటికప్పుడు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి పలు అవగాహన కార్యక్రమాల నిర్వహణ, సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడం, భారీ వర్షాలు, వరదలు, అగ్ని ప్రమాదాలు మరియు ఇతర సందర్భాల్లో విపత్తు నిర్వహణ సమాచారం అందించడం జరుగుతుంది అని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రాచకొండ వాట్సాప్ కంట్రోల్ నంబర్ 8712662111 ద్వారా కూడా బాధితులు ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీసీపీ యాదాద్రి రాజేష్ చంద్ర , డీసీపీ ఎల్ బి నగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డీసీపీ ఎస్బి కరుణాకర్, డీసీపీ క్రైం అరవింద్ బాబు, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, ఐటి సెల్ ఏసిపి నరేందర్ గౌడ్, ఇన్స్పెక్టర్ లు సుధాకర్, గట్టు మల్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి



**-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను కోరిన బీజేపీ నాయకులు**

గూడూరు, అగ్రనేత : గూడూరు డివిజన్లో ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సౌకర్యాలు లేక రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని మెరుగైన సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను కోట, వాకాడు మండలాల కు చెందిన బిజెపి నాయకులు కోరారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రిని సోమవారం విజయవాడలో మంత్రి చాంబర్లో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వర రావు,తిరుపతి జిల్లా బిజెపి కోర్ కమిటీ నాయుకులు దువ్వూరు గిరిధర్ రెడ్డి,తిరుపతి జిల్లా బిజెపి సీనియర్ నాయకులు పాదర్తి కోటారెడ్డి, , కోట, మండలాలకు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గూడూరు నియోజకవర్గ పరిధిలోని కోట, వాకాడు మండలాల లోని పలు ఆసుపత్రులలో మౌలిక సౌకర్యాలు, ఆస్పత్రుల పనితీరును పరిశీలించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు మంత్రి దృష్టికి తీసికెళ్లారు. స్పందించిన మంత్రి వచ్చే నెల 9వ తేదీ నెల్లూరు జిల్లా పర్యటన ఉందని అందులోభాగంగా గూడూరు డివిజన్ కి రానున్నట్లు ఆ క్రమంలో డివిజన్ లో ఆసుపత్రులను పరిశీలిస్తానని హామీ ఇచ్చినట్లు కోటేశ్వర రావు తెలిపారు. మండలంలో ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు, నిర్వహణ అధ్వానంగా ఉన్నాయని, దశాబ్దాల క్రితం వందలాది మందికి ఆరోగ్య సేవలు అందించిన బాలిరెడ్డిపాలెం ప్రభుత్వ వైద్యశాల దుస్థితి గురించి మంత్రి దృష్టికి గూడూరు నియోజక వర్గ ఇంచార్జి పాపారెడ్డి పురుషోత్తమ రెడ్డీ తీసుకెళ్లారు.మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందిస్తూ గత ప్రభుత్వం కన్నా,మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి సత్య కుమార్ హామీ ఇచ్చారన్నారు.

# గూడూరు అభివృద్ధి కోసం మంత్రులను కలిసిన గూడూరు ఎమ్మెల్యే పాశం.

**విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు ని, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసిన గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్.**



గూడూరు, అగ్రనేత:అసెంబ్లీ సమావేశాలకు పాల్గొన్న గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఈరోజు అసెంబ్లీ సమావేశం కి ముందు, గూడూరు అభివృద్ధి కోసం,గూడూరు ను నెల్లూరు లో కలపాలి అని విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మీరు యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు గూడూరు ను నెల్లూరు లో కలపాలి అని మా నియోజకవర్గం ప్రజలు కోరిన సంగతి చెప్పడం జరిగింది.అంతేకాకుండా చంద్రబాబు నాయుడు కి ఆయన పుట్టినరోజు గూడూరు లో వినతి పత్రం తో పాటు గూడూరు నియోజకవర్గం ప్రజలు కోరడం జరిగింది. దానికి స్పందించిన చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత గూడూరు ని నెల్లూరు లో కచ్చితంగా కలుపుతాం అని మాట ఇవ్వడం జరిగింది అని చెప్పడం జరిగింది. దానికి లోకేష్ బాబు ముఖ్యమంత్రి చంద్రబాబు తో మాట్లాడి త్వరలోనే గూడూరు ని నెల్లూరు లో కలిపేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. త-రువాత పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సార్ ని కలిసిగూడూరు నియోజకవర్గం లో పంచాయతీ రాజ్ పనులు చాలా వరకు ఆగిపోయిఉన్నాయని, మరి కొన్ని పనులు కేటాయిస్తే గూడూరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని వినతి పత్రం ఇచ్చిన గూడూరు గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్.సానుకూలంగా స్పందించినపంచాయతీ రాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,గూడూరు నియోజకవర్గం లో పెండింగ్ పనులకు నిధులు, మరికొన్ని కొత్త పనులు ఇచ్చి గూడూరు నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తాను అని మాట ఇవ్వడం జరిగింది అని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం స-ునీల్ కుమార్ తెలిపారు. అంతేకాకుండా గూడూరు నియోజకవర్గం అభివృద్ధికి, గూడూరు ని నెల్లూరు జిల్లా లో కలిపేందుకు కృషి చేస్తున్న మంత్రులకు, ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేస్తున్నాను అన్నారు. ఎమ్మెల్యే తో పాటు మంత్రులను కలిసిన వారిలో కిషోర్ నాయుడు,టీడీపీ నాయకులు ఉన్నారు.

# విద్యారంగానికి కనీస బడ్జెట్ కేటాయించని కేంద్ర ప్రభుత్వం

**-బిఆర్ఎస్ నేత షాహిద్ ఆలీ**



ఆర్మూర్ జులై 23, అగ్రనేత ప్రతినిధి : ఆర్మూర్ పట్టణంలోని బిఆర్ఎస్ నేత షాహిద్ అలీ మాట్లాడుతూ దేశంలో విద్యారంగానికి కనీస బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం కేటాయించలేదని అప్ కి బార్ మోడీ గ్యారంటీ అని ప్రచారం చేసిన ప్రధానమంత్రి మోడీ ఈ రోజు విద్యార్థులకు తప్పు దోవ పాట్టిస్తున్నారని, ఒక వైపు దేశంలో నిరుద్యోగం పెరుగుతుంది, మరో వైపు కేంద్రం మొండి చేయి చూపిస్తుంది దేశంలో నిరుద్యోగులకు మోడీ గ్యారంటీ అని ప్రచారం చేసిన బీజేపీ ఈ రోజు యువతకు టాప్ 500 కంపెనీలో ఇంటర్నల్ షిప్ ఇచ్చి అందులో 5000 నెలకు 12 నెలల పాటు ఇస్తాం అని తెలిపి నిరుద్యోగులను తప్పుదారి పట్టించారని అన్నారు ఉద్యోగాలపై కేంద్రం మాట తప్పిందని నిరుద్యోగం లేని దేశంగా భారత దేశం చేస్తాం అన్న మోడీ విద్య రంగానికి ఈ బడ్జెట్ పూర్తి నిరాశ పరిచింది అన్నారు మరో వైపు ఈ కాలంలో విద్యపై వ్యయం పరంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ నిష్పత్తి తగ్గింది. ఇది భారతదేశంలో పెరుగుతున్న విద్య ప్రైవేటీకరణనుమరియు తెలంగాణ అభివృధి బీజేపీ తోనే సాధ్యం అన్న బీజేపీ తెలంగాణ వాదన లేకుండా దేశ బడ్జెట్ రాష్టంలో చాల సమస్యలు ఉన్న వాటిని ఎక్కడ ప్రస్తావన లేదు కేంద్రానికి అత్యంత టాక్స్ కట్టే రాష్ట్రలో తెలంగాణ రాష్టం కూడా ఉంది అలాంటి తెలంగాణ రాష్టానికి బడ్జెట్ లో పేరు లేకుండా చేసిన కేంద్రం తెలంగాణ రాష్టం నుండి బీజేపీ కి 8 ఎంపీ లు ఉన్న తెలంగాణ రాష్టానికి మొండి చేయి చూపించిందని ఆయన తెలిపారు

# శానిటరీ సిబ్బంది హాజరు శాతాన్ని పరిశీలన



శానిటేషన్ మెరుగుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆదేశాలు మేరకు పలు సూచనలు చేసిన మాజీ కౌన్సిలర్లు బిల్లు చెంచురామయ్య, తాతపూడి ఇశ్రాయేల్ కుమార్

గూడూరు, అగ్రనేత: గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు, గూడూరు రెండవ పట్టణం లోని మాళవ్య నగర్ వాటర్ ట్యాంక్ ప్రాంగణంలో, ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు 15, 16, 17 సచివాలయాల పరిధిలోని శానిటరీ సిబ్బంది హాజరు కేంద్రానికి వెళ్ళి, సిబ్బంది హాజరు శాతాన్ని తనిఖీ చేసి, వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, డయేరియా లాంటి అంటూ వ్యాధులు ప్రబలకుండా, శానిటేషన్ మెరుగుపరిచేందుకు మాజీ కౌన్సిలర్లు బిల్లు చెంచురామయ్య తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ లు పలు సూచనలు చేయడం జరిగింది. కాల్వలలోని సిల్ట్ ను పూర్తిగా తీసివేయాలని కాలువలలో ఆయిల్ బాల్స్ వేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్లకు, శానిటరీ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. శానిటరీ వర్కర్లందరూ కలసికట్టుగా ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు గూడూరు పట్టణ ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా, గూడూరు ను క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. వీరి వెంట శానిటరీ ఇన్ స్పెక్టర్ లు పోలయ్య , సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రిస్టియన్ స్మశాన వాటిక స్థలం కొరకు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం.



అగ్రనేత కోదాడ :పట్టణంలో క్రిస్టియన్ స్మశాన వాటిక స్థలం కొరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు నియోజకవర్గం అధ్యక్షులు రెవ డా వి యేసయ్య పాస్టర్ మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణములో సుమారు 25000 జనాభా కలిగి వున్నాం అన్నారు. ఎవరైనా మరణిస్తే సరైన రీతిగా పాతి పెట్టడానికి స్థలం లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు వి శ్రీనివాస గౌడ్, టౌన్ అధ్యక్షులు ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భీమా కి దరఖాస్తు చేసుకోవాలి.




అగ్రనేత కోదాడ :మండలం లో జూన్ 28 వ తారీఖు వరకు కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన 18 నుండి 59 సంవత్సరాల వయసు ఉన్న రైతులు విధిగా రైతు భీమా కి నమోదు చేసుకోవాలనీ మండల వ్యవసాయ అధికారినీ పాలెం రజనీ తెలిపినారు. మంగళవారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలోని రైతు వేదికలో రైతు భీమ దరఖాస్తు లను తీసుకుని ఆమె మాట్లాడారు.మండలం లో నీ నాలుగు రైతు వేదిక లలో ఏఈఓ లు దరఖాస్తులు తీసుకుంటారు.రైతు భీమా దరఖాస్తు చేసు కోవడానికి కావాల్సినవి రైతు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, నామినీ ఆధార్ కార్డు, దరఖాస్తు ఫారం, ఇదివరకే రైతు భీమా కి నమోదు చేసుకొని ఏదైనా కారణాల వల్ల నామినీ నీ మార్చుకోవడం,ఆధార్ లో ఏమైనా తప్పులుంటే సరి చేసుకోవడానికి ఇప్పుడు అవకాశం కలదు కావున రైతు భీమా లో తప్పుల సవరణకు చివరి తేదీ ఈ నెల 30 వ తారీఖు. కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులకు చివరి తేది ఆగస్టు 5 2024.కావున అర్హత ఉన్న రైతులందరూ కూడా విధిగా మీ మీ రైతు వేదిక లలో రైతు భీమా కి నమోదు చేసుకోవలసిందిగా తెలియజేశారు. వారి వెంట వ్యవసాయ విస్తరణ అధికారి మహేష్, రైతులు పాల్గొన్నారు.

# మరోసారి రైతులను మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం



**-తెలంగాణ రైతు సంఘం**
**- రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్**

యాదాద్రి అగ్రనేత : 2024-25 సంవత్సరానికి పార్లమెంట్లో ఈ రోజు ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ రైతులను, వ్యవసాయరంగాన్ని పూర్తిగా మోసం చేసే విధంగా ఉంది. వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకున్నది. తెలంగాణరైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ మాట్లాడుతూ రైతు వ్యతిరేకంగా ఉన్న ఈ బడ్జెట్ను సవరించాలని తెలంగాణ రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వ మోసపూరిత వైఖరినీ నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా నిరసనలు తెలియజేయాలని రైతాంగాన్ని కోరుతున్నది. రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చేందుకు ఈ బడ్జెట్ పూనుకోలేదు. పైగా, ఎరువులకు ఇస్తున్న సబ్సిడీలో కోత పెట్టేందుకు పూనుకున్నది. 14 వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలను పెంచామని ఆర్థిక మంత్రి గారు ప్రకటించారు. కానీ, స్వామినాథన్ కమీటి సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలి. కొనుగోలుకు చట్టబద్ధత కల్పించాలి. కార్పొరేట్లకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం దేశంలో సగం మందికి పైగా ఉపాధిని చూపిస్తున్న వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించేందుకు కూడా సిద్ధం కావడం లేదు. రుణమాఫీ ప్రస్తావనే తీసుకురాలేదు. సహకార రంగాన్ని బడా కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు పూనుకుంటున్నది. ఆహార సబ్సిడీగానీ, వడ్డీమాఫీ పథకానికి గానీ, వ్యవసాయ పరిశోధనలకు గానీ, పెరిగిన బడ్జెట్కు అనుగుణంగా కూడా నిధులు పెంచలేదు. వడ్డీమాఫీ పథకానికి 2022-23 సంవత్సరంలో రూ.23,000ల కోట్లు ఖర్చు చేస్తే, ఇప్పుడు రూ.22,600 కోట్లు మాత్రమే కేటాయించింది. రీసెర్చ్ కొరకు 2022-23 సంవత్సరంలో రూ.1836 కోట్లు ఖర్చుచేస్తే ఇప్పుడు రూ.1200 కోట్లు మాత్రమే కేటాయించారు. రీసెర్చ్ మొత్తాన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్తున్నారు. పంటల భీమా పథకంలో కూడా నిధులు కోత పెట్టారు. ప్రధానమంత్రి ఫసల్బీమా పథకాన్ని భీమా కంపెనీలకు కాకుండా రైతాంగానికి ఉపయోగపడే విధంగా మార్చాలన్న రైతుల డిమాండ్ నెరవేర్చే ప్రయ-త్నం చేయలేదు. రైతులకు పెన్షన్ ఇవ్వాలన్న డిమాండ్ను కూడా నెరవేర్చలేదు. ఉపాధిహామీ పథకానికి కోతలు పెట్టింది. తెలంగాణ రాష్ట్రానికి విభజన హామీలు ఏ ఒక్కటి అమలు చేసేందుకు పూనుకోలేదు. సాగునీటి ప్రాజెక్టులలో పాలమూరు, రంగారెడ్డితో సహా ఏ ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్రం నుండి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు, ఇక్కడి నుండి ఎన్నికైన 8 మంది పార్లమెంట్ సభ్యులు కేంద్రంపై ఒత్తిడి చేయాలని తెలంగాణ రైతు సంఘం విజ్ఞప్తి చేస్తున్నదని అన్నారు.

# మండల పాస్టర్స్ కమిటీలు ఎన్నిక




అగ్రనేత కోదాడ : కోదాడ మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీల ఎన్నికను కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ జె సుదర్శనం, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ కె. జోసఫ్, కోర్ కమిటీ ఛైర్మన్ రెవ డాక్టర్ కె. శ్రావణ్ కుమార్ ల ఆధ్వర్యంలో పట్టణంలోని బంజార కాలనీలో గల ఎల్షద్దాయి ప్రార్థనా మందిరంలో మంగళవారం నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు. ఈ సమావేశంలో తొలుత నియోజకవర్గ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ జె సుదర్శనం బైబిల్ లోని సందేశం అందించగా, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. జోసెఫ్ ఎన్నికను నిర్వహించారు. ఎన్నిక %ఝ% అనంతరం రెవ డాక్టర్ కె శ్రావణ్ కుమార్ ఎన్నికైన వారికి ధ్రువపత్రాలు అందజేశ-ారు. కోదాడ టౌన్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడిగా పి.పాల్ చారి, ప్రధాన కార్యదర్శిగా జె. దానియేలు, ట్రెజరరీగా జి.ఆమోస్, ఉపాధ్యక్షులుగా పి.వినోద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కె. సురేష్, గౌరవ అధ్యక్షులుగా ఆర్. జోసెఫ్ రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబెర్లుగా టి. ప్రభుదాసు, ఇ. అబ్రాహాము, పి. మార్టిన్ లూతర్, వి. జాన్ పాల్, కె. సతీష్, కె. ప్రసన్న కుమారిలు ఎన్నిక కాగా కోదాడ మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడిగా షేక్. కొర్నేలిబాబు, ప్రధాన కార్యదర్శిగా జి. దానియేలు, ట్రెజరరీగా యు. యోసేపు, ఉపాధ్యక్షులుగా కె. ఏసుబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పి. సైమన్, గౌరవ అధ్యక్షులుగా సమాధానం, ఎగ్జిక్యూటివ్ మెంబెర్లుగా నాగేశ్వరరావు, ఎల్లయ్య, డేవిడ్ సన్, ఎస్కే వినయ్, సత్యం బాబు, యెషయా, బెంజిమన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక అనంతరం కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యులు లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ కందుల కోటేశ-్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోటిరెడ్డి, మాజీ కౌన్సిలర్ కాంపాటి శ్రీనులు నూతనంగా ఎన్నికైన పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీల వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ట్రెజరర్ పరంజ్యోతి, కోర్ కమిటీ వైస్ చైర్మన్ కె. యెషయా, నియోజకవర్గ జాయిన్ సెక్రటరీ సామ్యూల్, మునగాల మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు సిహెచ్. ఆదాము, మోతే మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు ఎల్. లాజర్, చిలుకూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు పి. రమేష్, అనంతగిరి మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు కె. రామారావు, నడిగూడెం మండల పాస్టర్స్ ప్రతినిధి బి. గాబ్రియేల్, కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో ఘనంగా ఎంపీ చామల జన్మదిన వేడుకలు



రామన్నపేట అగ్రనేత :నకిరేకల్ నియోజవర్గం రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేకు కట్ చేసి కార్యకర్తలకు మిఠాయి పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరు-ద్దీన్,మండల కాంగ్రెస్ నాయకులు గోదాసు వృధ్వీరాజ్, ఆకవరపు మధుబాబు, మొహమ్మద్ నాసర్, మొహమ్మద్ రెహాన్,మొహమ్మద్ అక్రం, సాల్వేర్ లింగం,కొమ్ము శేఖర్, గోదాసు శీను, ఆవుల నరసింహ, సత్య ప్రకాష్, మహమ్మద్ రిజ్వాన్,లవణం సాయి,మహమ్మద్ అజార్,కేశవ్ దాస్ ఉదయ్,గోదాస్ సాయి,మొహమ్మద్ సలీం, చింతల కృష్ణ,కక్కిరేణి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# డిప్యూటీ సీఎం డేట్స్ కోసం నిర్మాతలు వెయిటింగ్..!



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమితో జతకట్టి ఎన్నికల్లో సంచలన విజయం సాధించారు పవన్‌కళ్యాణ్. జనసేన బరిలో నిలిచిన 21 స్థానాలకు గాను 21 స్థానాలు గెలిచి చరిత్రను తిరగరాశాడు జనసేన అధ్యక్షుడు. చంద్రబాబు నాయుడు గెలుపులో కీలక పాత్ర వహించిన ఆయనకు ఏపీ డిప్యూటీ సీఎం పదవి వరించింది. అయితే ఇక అప్పటినుండి పవన్ కళ్యాన్ డీప్యూటి సీఎం హోదాలో ప్రజాసేవలోనే నిమగ్నమయ్యాడు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పరిష్కారించాల్సిన సమస్యలపై దృష్టి సారించాడు. అయితే ఇటు సినిమాల్లో పవన్‌కళ్యాన్ హీరోగా మొదలుపెట్టి షూటింగ్‌లు మధ్యలో ఆగిపోయిన సినిమాలు ఆయన పూర్తిచేయాల్సి వుంది. ఈ చిత్ర నిర్మాతలు ఆలెడ్రీ పవన్ సంప్రదించడం మొదలుపెట్టారు. ఇందులో హరి హర వీర మల్లు చిత్రం ఒకటి. ఈ చిత్రం షూటింగ్ ఎనభై శాతం పూర్తిచేసుకుంది. బ్యాలెన్స్ వర్క్ పార్ట్ కోసం నిర్మాత ఎ.ఎం. రత్నం పవన్ డేట్స్‌ను కోరుతున్నాడు. కేవలం ఒక పది రోజులు డేట్స్‌కేటాయిస్తే పవన్‌కల్యాణ్ పార్ట్ షూటింగ్ పూర్తి అవుతుంది. దీంతో పాటు సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఓజీని చిత్రం షూటింగ్‌ను కూడా పవన్‌కళ్యాన్ పూర్తి చేయాల్సింది. ఈ సంవత్సరమే పవన్ అభిమానులకు ఆ సినిమాను చూపించాలనే ఉత్సాహంతో వున్నారు సుజిత్. ఇక హరీష్ శంకర్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్మాతక్మంగా రూపొందనున్న ఉస్తాద్ గబ్బర్‌సింగ్ ఓ రెండు షెడ్యూల్స్‌ను మాత్రమే పూర్తిచేసుకుంది. హరీష్ శంకర్ పవన్ కళ్యాణ్ బిజీని అర్థం చేసుకుని ఈ లోపుగా రవితేజతో మిస్టర్ బచ్చన్ కూడా పూర్తిచేశాడు. సో పవన్‌కళ్యాణ్ ఏపీ సమస్యలు పరిష్కరించే దిశలో వున్నారు. రాజకీయాల్లో బిజీగా వున్న పవన్‌ను డేట్స్ ఎలా అడగాలో తెలియక సతమతవవుతున్నారు. అయితే పవన్ మాత్రం తానే వీలు చూసుకుని షూటింగ్ చేద్దామనే చెప్పినట్లు తెలిసింది. నిర్మాతలు కూడా పవన్ కళ్యాణ్ డేట్స్ కోసం వెయిట్ చేస్తున్నారు.

# ఖేలో ఇండియాకు అగ్రతాంబూలం.. బడ్జెట్‌లో 900 కోట్లు కేటాయింపు



కేంద్ర వార్షిక బడ్జెట్‌లో క్రీడలకు అగ్రతాంబూలం దక్కింది. గ్రామీణ స్థాయిలో క్రీడల అభివృద్ధికి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భారీ మొత్తాన్ని కేటాయించారు. మంగళవారం లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆమె క్రీడా మంత్రిత్వ శాఖకు రూ.900 కోట్లు ఖరారు చేసినట్టు వెల్లడించారు. గత బడ్జెట్ కేటాయింపుతో పోల్చితే ఈసారి రూ.20 కోట్లు అదనంగా మంజూరు చేయడం విశేషం. ఖేలో ఇండియా కార్యక్రమానికి రూ. 900 కోట్లను ఖర్చు చేయనున్నారు. గ్రామీణ, మండల స్థాయిలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, ఆర్థికంగా అండగా నిలిచేందుకు ఈ మొత్తాన్ని ఉపయోగించాలనేది కేంద్ర ఉద్దేశం. కేంద్ర మంత్రి నిర్మలా సీతారమన్ 2024-25కు గనూ రూ.3,442.32 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారు. రికార్డు స్థాయిలో ఏడోసారి ఆమె బడ్జెట్‌ను సభ ముందు ఉంచారు. దాంతో, అత్యధికసార్లు కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మూడో ఆర్థిక మంత్రిగా నిర్మలమ్మ పేరు రికార్డుపుటల్లో నిలువనుంది. కాంగ్రెస్ హయాంలో పీ. చిదంబరం 9సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు.

## పారిస్‌లో కరోనా కలకలం.. 'ఒలింపిక్స్ విలేజ్'లో హై అలర్ట్




పారిస్ ఒలింపిక్స్ పోటీల ఆరంభానికి ముందే కరోనా కలకలం రేపింది. ఆస్ట్రేలియాకు చెందిన వాటర్ పోలోక్రీడాకారిణికి కరోనా పాజిటివ్ వచ్చింది. దాంతో, అప్రమత్తమైన అధికారులు సదరు ప్లేయర్‌ను ఐసోలేషన్‌లో ఉంచారు. ఆమెతో పాటు కలిసి ఉన్న వాళ్లకు కూడా నిర్వాహకులు కొవిడ్ టెస్టు చేశారు. అయితే.. కొవిడ్ వచ్చింది ఎవరికి? అనేది మాత్రం అధికారులు వెల్లడించలేదు.'వాటర్ పోలో జట్టులోని ఇద్దరికీ కరోనా పరీక్షలు జరిపాం. వాళ్లలో ఒకరికి కొవిడ్ పాజిటివ్ వచ్చింది. దాంతో, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా సదరు అథ్లెట్‌ను ఐసోలేషన్‌లో ఉంచాం. ఇది టోక్యో కాదు. అందుకని కంగారు పడాల్సిన పనిలేదు. ఆమె రోజూవారీగానే ట్రైనింగ్ తీసుకుంటోంది. కాకపోతే ప్రత్యేక గదిలో ఉంటోంది. అయితే.. ఆమెకు మళ్లీ పరీక్షలు నిర్వహిస్తాం. మా వైద్యబృందం క్లియరెన్స్ ఇచ్చాకే ఆమెను పోటీలకు అనుమతిస్తాం' అని ఆస్ట్రేలియా ఒలింపిక్స్ టీమ్ చీఫ్ అన్నా మేర్స్ వెల్లడించింది.

# టీమిండియా ప్రాక్టీస్ షురూ.



శ్రీలంక పర్యటనను విజయంతో ఆరంభించేందుకు భారత జట్టు శ్రమిస్తోంది. లంకకు వెళ్లిన మరుసటి రోజే టీమిండియాప్రాక్టీస్ షురూ చేసింది. హెడ్‌కోచ్‌గా గౌతం గంభీర్ తొలి శిక్షణా శిబిరంలో పాల్గొన్నాడు. పల్లెకెలె స్టేడియంలో ఆటగాళ్లకు బ్యాటింగ్ సలహాలు ఇచ్చాడు. టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో పాటు అందరితో వ్యాయామాలు చేయించాడు. భారత జట్టు నెట్స్ ప్రాక్టీస్ వీడియోను బీసీసీఐ ఎక్స్ ఖాతాలో పెట్టింది. భారత్, శ్రీలంకలు జూలై 27 శనివారం తొలి టీ20లో తలపడనున్నాయి. భారత్, శ్రీలంకలు కొత్త హెడ్‌కోచ్‌ల నేతృత్వంలో బరిలోకి దిగుతున్నాయి. ఇటు గౌతం గంభీర్‌కు, అటు లంక లెజెండ్ సనత్ జయసూర్య కు ప్రధాన కోచ్‌గా ఇది తొలి సిరీస్. దాంతో, ఇరువురు తమ మార్క్ చూపేందుకు సిద్ధమయ్యారు. అందుకని ఈ సిరీస్‌లో ఆతిథ్య జట్టు నుంచి టీమిండియాకు గట్టి పోటీ ఎదురయ్యే అవకాశముంది.

# ఇంటింటికి మొక్కల పంపిణీ

- ముమ్మరంగా సాగుతున్న వన మహోత్సవం
- మొక్కలను కావాల్సిన వారు అధికారులను సంప్రదించగలరు.

## వార్డు కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్





**కీసర. జులై 23 (అగ్రనేత) :** వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని నాగారం మున్సిపాలిటి సిబ్బంది ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. మొక్కలను కాలాల్సిన వారు పూలు, పండ్లు, మొక్కలు అందుబాటులో ఉన్నాయని వాటి కోసం బిల్ కలెక్టర్ బిక్షపతి(సెల్ నెం. 8639825768), జవాన్ కుమార్(సెల్ నెం. 9397346695) గారి సెల్ నెంబర్లను సంప్రదించగలరని కౌన్సిలర్ అనిత సుధాకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కె. చంద్రారెడ్డి, మున్సిపల్ అధికారులు, పలువురు 9వ వార్డు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన జీవన్ రెడ్డి





కూసుమంచి **అగ్రనేత**: జుజ్జులరావు పేట గ్రామంలో ఇటీవల మరణించిన నాలుగు కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కంచర్ల జీవన్ రెడ్డి గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన బొల్లం అవిలయ్య, దాట్ల పెద్ద గోపయ్య, దాట్ల పూజ, పడిశాల గురువయ్య కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం.. అదేవిధంగా తన వంతు ఆర్థిక సాయం గా తల 25 కేజీల బియ్యాన్ని ఇవ్వడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో జుజ్జులరావుపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కనతాల నాగయ్య, పడిశాల మైసయ్య, శేఖర్ రెడ్డి, శ్రీరాములు నరేష్, కొమరయ్య, కోలకొండ వెంకటేశ్వర్లు, జిల్లపల్లి ఉప్పయ్య, పడిశాల మైసయ్య, పడిశాల ఏడుకొండలు, వేముల కవి, మార్గం రవి మరియు తదితరులు పాల్గొన్నారు

## స్మితా సబర్వాల్ చేసిన వాఖ్యలు వెనక్కి తీసుకోని, క్షమాపణ చెప్పాలి
# ప్రియదర్శిని మేడి బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

అగ్రనేత ప్రతినిధి రామన్నపేట: బాధ్యతాయుతమైన ఐ. ఏ. ఎస్. అధికారి స్మిత సబర్వాల్, వికలాంగుల పట్ల చేసిన అనుచిత వాఖ్యలు, వెంటనే వెనక్కి తీసుకొని, వికలాంగులకు క్షమాపణ చెప్పాలని ప్రియదర్శిని మేడి బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగానికి విరుద్ధంగా ఈ వ్యాఖ్యలు ఉన్నాయని రాజ్యాంగ విలువలకి తూట్లు పొడిచే విధంగా స్మిత్ సబర్వాల్ గారు మాట్లాడటం గర్హనీయం. అవకాశాలు కల్పిస్తే ఎవరైనా ఏదైనా సాధించగలం అనే నమ్మకాన్ని రాజ్యాంగం ద్వారా పొందుపరచడం జరిగింది. ఆమె మాట్లాడుతూ ఎందరో వికలాంగులు విభిన్న ప్రతిభను కనబర్చి, చరిత్ర పుటల్లోకి ఎక్కిన సంఘటనలు స్మిత సబర్వాల్ మరవరాదని ఆమె అన్నారు. మీరన్నట్టు నిజంగా బ్యూరోక్రాట్లు అంతే సమర్థవంతంగా రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగకుండా పనిచేస్తూ ఉంటే ఇప్పటికే మన దేశ కరెన్సీ డాలర్ తో సమానం అయి ఉండేది. ఇంత గొప్ప స్థాయిలో ఉన్నటువంటి వ్యక్తి ఇంత సంకుచితంగా ఆలోచించటం శోచనీయం. వికలాంగుల సమాజానికి స్మిత సబర్వాల్ భేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనిచో బి ఎస్ పి పార్టీ ఆద్వర్యంలో ఆందోళనలు చేపడతామని ఆమె హెచ్చరించారు.



# మత్తుకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దు ఎస్.ఐ పి.మల్లయ్య

అగ్రనేత ప్రతినిధి రామన్నపేట :మాదక ద్రవ్యాలు,గంజాయి,మత్తు పదార్థాలకు అలవాటుపడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని




స్థానిక ఎస్.ఐ పి.మల్లయ్య అన్నారు. మునిపంపుల గ్రామంలో భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం ఆద్వర్యంలో మాదకద్రవ్యాలు,గంజాయి,మత్తు పానియాలు,మూడనమ్మకాల నిర్మూలన విద్యార్థులు,యువకుల పాత్ర పై నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత మాదకద్రవ్యాలకు వ్యసనపరులుగా మారుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు.బాగా చదివి ఉద్యోగం సాదిస్తే ఆ కుటుంబంలో రాబోయే తరం బాగుపడుతుంది కాని మత్తుకు బానిసైతే తన కుటుంబం రోడ్డున పడుతుందన్నారు. మన చుట్టూ ఉన్న సమాజాన్ని నేటి యువతనే కాపాడుకోవాలన్నారు.అదే విదంగా సైబర్ క్రైంల పట్ల జాగ్రతగా ఉండాలని అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి చేప్పమంటే చెప్పవద్దు స్థానిక పోలీస్ స్టేషన్ కు పిర్యాదు చేయాలన్నారు. యువతను చైతన్యం చేసి మత్తుబానిసనుండి దూరం చేసేందుకు భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం కృషి అభినందనీయమన్నారు. శాస్త్రీయ ఆలోచన పెంచుకోవాలి విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ యువత మూడనమ్మకాలను పారద్రోలి శాస్త్రీయ ఆలోచనను పెంపొందించుకోవాలని విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు తాటి రమేష్ పిలుపునిచ్చారు. సదస్సుకు ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ



శాస్త్ర సాంకేతికత అభివృద్ది చెందుతున్న నేటి సమాజంలో మూడాచారాలు, ముడభక్తి పెరిగిపోతుందన్నారు. మంత్రాల పేరుతో నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో హత్యలు జరుగుతున్నవి, బాబాలు,సాప్ములు పేదల బలహీనతను ఆసరాగా చేసుకుని ఆర్థిక దోపిడి చేసస్తున్నారన్నారు. యువత ప్రజలను చైతన్యం చేసేందుకు ముందుకు రావాలన్నారు. అనంతరం మ్యాజిక్ షో చేసి బాబాలు ప్రజలను ఎలా మోసగిస్తారో ప్రదర్శన ద్వారా కళ్ళకు కట్టినట్టు చూపించి మంటలను నోట్లో మగుతూ, నీళ్ళను మాయం చేస్తు, కొబ్బరికాయతో ఇంద్రజాలం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డి.వై.ఎఫ్.ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఐత విజయ్ కుమార్, ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు తొలుపునూరీ చంద్రశేఖర్, జంపాల అండాలు, శ్రీనివాస్, జితేందర్, నోముల రమేష్, భూడిద భిక్షం, బత్తిని సందీప్, పోగుల ఉపేందర్, ఉయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పూలే సేవా సమితి

**తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గా -ఎస్.లక్ష్మణ్ నియామకం**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 23 అగ్రనేత న్యూస్ రిపోర్టర్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నాగల్గిద్ద మండల పరిధిలోని దామర్గిద్ద గ్రామానికి చెందిన ఎస్.లక్ష్మణ్ ను అంబేద్కర్ పూలే సేవా సమితి తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు రహీమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరి ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బైండ్ల కృష్ణ నియమించి ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్.లక్ష్మణ్ మాట్లాడుతూ. సామాజిక సేవ కార్యకర్తగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ కార్యక్రమాలు చేస్తాను.నా ఉన్నత విద్యను, అక్షరాజ్ఞానని, మేధస్సును గుర్తించిన అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ రహీమ్. నేను ఎల్లప్పుడూ సంఘం యొక్క నియమ నిబంధనలు పాటించి అంబేద్కర్ పూలే సేవా సమితి కార్యక్రమాలన్నీ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ప్రతి ఒక్కరికీ తెలిసే విధంగా ప్రజల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని నా మీద నమ్మకం తో నాకు ఈ పదవి కట్టబెట్టిన రాష్ట్ర అధ్యక్షులు రహీమ్ ప్రధాన కార్యదర్శి వై పండరి, రాష్ట్ర కమిటీ కి నా హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేశారు.



# జి ఎన్ వి సతీష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు




అగ్రనేత రిపోర్టర్ మల్కాజిగిరి : ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని పీ వీ ఎన్ కాలనీ ఫ్యూచర్ ఫౌండేషన్ లో జి ఎన్ వి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మైనంపల్లి శివంకు బాబు జన్మదినం సందర్భంగా కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, కేక్ కటింగ్ చేసి పళ్ళు పంపిణీ చేసి పిల్లలకు అన్నదానం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, సంతోష్ రాందాస్, కన్నా, జీడీ చరణ్ జిత్ గౌడ్, పార్థసారథి, అజాం భాయ్, రఘు యాదవ్, సంజయ్, యాదగిరి, కిషోర్, రాజు, సందీప్ గౌడ్ ఫారుక్, ఇస్తారి, తదితరులు పాల్గొన్నారు

# ఆర్మూర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా బాధ్యతలు చేపట్టిన జి .రామకృష్ణ



ఆర్మూరు,జూలై 23 అగ్రనేత ప్రతినిధి లిక్కీ శ్రావణ్ : ఆర్మూర్ పట్టణంలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా జి .రామకృష్ణ. బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈయన నిర్మల్ ప్రధాన ప్రథమ శ్రేణి న్యాయస్థానం ఫ్రీ జె ఎఫ్ సీఎం కోర్టు నుండి బదిలీపై ఆర్మూర్ కు వచ్చారు. ఈయన అడిషనల్ కోర్టు ఆర్మూర్ కు కూడా అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు. ఈయనకు ఆర్మూర్ డివిజన్ పోలీసు అధికారులు, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు మంగళ వారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు. ఈయనను కలిసిన వారిలో ఏ. సి. పి శ్రీ బస్వ రెడ్డి మరియు భీంగల్ సిఐ నవీన్ డిచ్పల్లి సిఐ మల్లేష్,ఆర్మూర్ రూరల్ సర్కిల్ సిఐ మరియు ఆర్మూర్ టౌన్ సిఐ ఇన్చార్జ్ శ్రీధర్ రెడ్డి , డివిజనల్ డివిజనల్ ఎస్సై తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయుల చేసిన సేవలు మరువలేనివి.

అగ్రనేత ప్రతినిధి రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను మంగళవారం కక్కిరేణి ప్రాథమిక పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయలు ఉపేందర్ జి అధ్యక్షతన జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు , ఉపాధ్యాయ బృందంచే ఘనంగా సత్కరించి వీడ్కోలు పలుకుతూ నూతన ఉపాధ్యాయులకు ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నిబద్ధత కలిగి ఉండి విద్యాభివృద్ధికి విశేష కృషిని గ్రామ పెద్దలు పాఠశాల యాజమాన్యం వారి సేవలను గుర్తు చేశారు.పాఠశాల అభివృద్ధి కొరకు దాతలు ముందుకు వచ్చి కంప్యూటర్ ఎల్ఈడి , టీవీ హామీ ఇచ్చిన గ్రామ పెద్దలు పిట్ట రాంరెడ్డి , రామేశ్వరరావు గార్లకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చిల్లా ప్రేమలత మురళీకృష్ణ , జిల్లా పరిషత్ఉన్నతపాఠశాలఉపాధ్యాయులు ,ప్రద్యుమ్న చార,మాజీ చైర్మెన్ వేముల దయాకర్ ఉపాధ్యాయులు గణేష్ ,గోపాల్ రెడ్డి,కృష్ణ స్వర్ణ




లత, రాజబాబు , శ్రీనివాసరావు , వేముల సైదులు, అంగన్వాడీ టీచర్స్ ఉమ ,యశోద ,సుధామల్లిక,ధనమ్మ ,అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

# బోళ్ల యాదమ్మ కు పింఛను అందజేసిన ఆర్టీఐ సతీష్




అగ్రనేత ప్రతినిధి రామన్నపేట : యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం పిపల్ పహాడ్ గ్రామంలో పోస్ట్ అఫిస్ వద్ద బోళ్ల యాదమ్మకు ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్ చేతుల మీదుగా పింఛను ఇప్పించడం జరిగింది. వివరాల్లోకి వెళితేబోళ్ల యాదమ్మ భర్త శివయ్య గత మూడు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించగా అతను బ్రతికి ఉండగా పింఛన్ తీసుకోగా తను మరణించిన తరువాత బోళ్ల యాదమ్మ వితంతు పింఛను కోసం దరఖాస్తు చేసుకోగా గత మూడు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ కార్యాలయం, మండల కార్యాలయల చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయింది. ఆవిడ గ్రామంలో ఉన్న ఆర్టీఐ రక్షక్ టీం రోశనగరి యాదయ్య, బుగ్గరాములు, ని సంప్రదించగా వివరాలు తీసుకుని కార్యాలయలలో విచారణ చేసి బోళ్ల యాదమ్మ కు పింఛను మంజూరు చేయాలని అధికారులను ప్రశ్నించగా వెంటనే ఈ నెలలో పింఛను మంజూరు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీపీఎం డి. భార్గవి రోశనగరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బొటానికల్ గార్డెన్ సందర్శించిన గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయలనాగేశ్వరరావు

ఖమ్మం అగ్రనేత: బొటానికల్ గార్డెన్ ను సందర్శించిన అటవి అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య గారు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హైదరాబాద్ కొత్తగూడ లోని బొటానికల్ గార్డెన్ ను అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య గారితో కలిసి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు సందర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ఇలాంటి గార్డెన్స్ పెంపకానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.గార్డెన్స్ ఆరోగ్యానికి,అహ్లాదానికి ఎంతో దోహదం చేస్తాయని వారు అన్నారు.



# ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ను కలిసిన పెంద్ర అంజయ్య



కూసుమంచి అగ్రనేత: హైదరాబాద్ లో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి గౌరవ శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారిని మర్యాద పూర్వకంగా కలిసిన కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య. రైతు రుణమాఫీ అమలు చేసి రైతుల ముఖాల్లో ఆనందం చూసి. రైతుల పక్ష ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మరో సారి నిరూపించిన తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, తుమ్మల నాగేశ్వరరావు కి మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపిన పెంద్ర అంజయ్య

# నారాయణఖేడ్ నుండి అరుణాచలం కు ప్రత్యక్ష బస్సు...!




**ఖేఢ్ ప్రాంతీయ వాసులు**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 23 అగ్రనేత న్యూస్ రిపోర్టర్: సంగారెడ్డి జిల్లా శాసనసభ నియోజకవర్గ కేంద్రమైన సోమవారం నారాయణఖే డిపో నుండి గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం నాడు అరుణాచలం బస్సు ప్రారంభించారు టీఎస్ ఆర్టీసీ సంస్థ ఎండి సజ్జన్నర్ మన రీజినల్ ప్రభు లత మేడం డిప్యూటీ రీజినల్ మేనేజర్ దైవాదినం ఆదేశానుసారం నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశయ్య. అరుణాచలం కాణిపాకం వేలూరు గోల్డెన్ టెంపుల్ తిరుగు ప్రయాణంలో జోగులాంబ. ఐదవ శక్తిపీఠం అమ్మవారి టెంపుల్. దర్శించడం జరిగినది. గురుపూర్ణిమ సందర్భంగా నారాయణకేడ్ నుండి సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేయడం జరిగింది. 30 మంది భక్తులు నారాయణఖేడ్ చుట్టుపక్కల ప్రయాణికులు గిరి ప్రదక్షిణ చేయడం జరిగినది బస్సులో ప్రయాణించిన భక్తులు చాలా సంతోషంగా వెళ్లి వచ్చినామని కొనియాడారు. పాండు నాగమణి . బీరయ్య సునంద. చామకూర రామకృష్ణ రుక్మిణి. నెహ్రూ. సంగీత. అనిత. సరోజ సత్యనారాయణ సంఘయ్య స్వామి. పిట్ల రవీందర్. వైద్యనాథ్. గుర్రం శ్రీనివాస్ మారడి శ్రీశైలం ముక్తా వెంకటాపూర్ స్పందన మున్నూరు రాములు. 30 మంది. సూపర్ లగ్జరీ బస్సులో. చాలా ఆనందంగా మూడు రోజులపాటు గడిపామని మన ఎండి సజ్జనర్. రీజినల్ మేనేజర్ ప్రభు లత మేడం డిప్యూటీ రీజినల్ మేనేజర్ దైవ దినం మల్లేశం కు ప్రతి సంవత్సరం గురుపౌర్ణమి సందర్భంగా. బస్సు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు వారికి టీ ఎస్ ఆర్ టీ సి అధికారులకు హర్షం వ్యక్తం చేశారు

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం ఓబీసీసీఎల్ నాయకుడు వేణు



కూసుమంచి అగ్రనేత: కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు మళ్ళీ నిరాశనే బోయిన వేణు అన్నారు.తెలంగాణపై కేంద్రానికి ఉన్న నిర్లక్ష్యాన్ని మోడీ ప్రభుత్వం స్పష్టం చేసిందని, తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్రంలో సహాయక మంత్రులుగా ఉన్నప్పటికి రాష్ట్రానికి నిధులు తేవడంలో విఫలమయ్యారన్నారు. గతంలో ఉన్న 4 గురు ఎంపీలకు రెట్టింపు 8 మంది ఎంపీలు అయిప్పటికి రాష్ట్రానికి నిధులు లేకుండా అందరు కలిసి మోసం చేశారని, ఇది రాష్ట్రం పైన కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిన్నచూపుకు నిదర్శనమన్నారు

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co